# చిత్ర కదంబం

## సినీ బఠాణీలు

## ఏరుకొచ్చినవారు - సినీజ్ఞా నానందమహర్షి




దాదాపు 36 ఏళ్ళ క్రిందట ఆచార్య ఆత్రేయ 'ప్రేమ్ నగర్' సినిమాతో సినీ సంభాషణల రచయిత 'పవర్' ఏమిటో తెలియచేశారు. ఆ తరువాత గణేశ్ పాత్రో, గొల్లపూడి మారుతీరావు వగైరా రచయితలు సినిమాల్లో ఆలోచింపచేసే సంభాషణలు వ్రాసారు. ఐతే ఇటీవల కాలంలో సెటైర్లు తప్ప సరైన సంభాషణలు రావడంలేదన్న వాదనని బలహీనపరుస్తూ , వేసవిలో చిరుజల్లులా వచ్చిన 'గమ్యం' సినిమాలో సంభాషణలు మళ్ళీ తెలుగు ప్రేక్షకులని ఒక కుదుపు కుదుపుతున్నాయి. సినిమాలో ప్రతి పాత్రా ఆ పాత్ర ఔచిత్యానికి తగినట్లు మాట్లాడ్డం ఒక ప్రత్యేకత. అనేక సంభాషణలు మనసుకి సూటిగా తాకి పదే పదే ఆలోచింపచేస్తాయి. సంభాషణల రచయిత ప్రఖ్యాత నాటక రచయిత శ్రీ గంధం నాగరాజు. (ప్రఖ్యాత రచయిత శ్రీ గంధం యాజ్ఞవల్క్య శర్మగారి అబ్బాయి) 'కౌముది' కి ఆత్మీయ మిత్రులు. మచ్చుకి కొన్ని సంభాషణలివిగో..

***

జానకిని వెదుక్కుంటూ వెళ్ళే ప్రయాణంలో తనని తాను తెలుసుకున్న అభిరామ్, చివరలో జానకిని కలుసుకోగానే చెప్పే మాటలు:

"మనిషంటే కాసిని కన్నీళ్ళు..కొంచెం కోపం..అర్థం చేసుకోవడం..ఆవేశపడ గలగడం.. ఇవేమీ నాలో లేవు .. ఆ విషయం నాకే తెలీదు."

***

గాలి శీను స్నేహితుని చేతుల్లో చనిపోయేప్పుడు

" ఈ శీనుగాడి సీన్ ఐపోయింది బాస్.. బాసూ అందరూ చచ్చిపోయేటప్పుడు నొప్పి ఉందనుకుంటారు. కానీ ..చచ్చిపోయేప్పుడు నొప్పి ఉండదు..బాధ ఉంటుంది. మిమ్మల్నందరినీ వదిలి వెళ్ళిపోతున్నాననే బాధ"

***

శీను మరణించాక మాజీ నక్సలైట్ వ్యాఖ్య
"తప్పులు అందరూ చేస్తారు, కానీ త్యాగాలు కొందరే చేస్తారు"

***

భుక్తికోసం అంగాంగ ప్రదర్శనచేసే రికార్డింగ్ డాన్సర్ ని ఊరి రౌడీల బారి నుంచీ రక్షించాక శీను:
"ఆడదాని జీవితంలో ఎన్ని కన్నీళ్ళు బాసూ.. అందుకే భూమ్మీద మూడొంతులు నీళ్ళే ఉన్నాయి"

***

శీను గురించి టీకొట్టు ఓనర్:
"శీను దొంగాడేమో కానీ దొంగనాయాల కాదు బాబూ.. దొంగంటే తెలీనివాడిదగ్గర యేసేసే వాడు. దొంగనాయాల అంటే తెలిసిన వాడిని కూడా ఎత్తేసే వాడు.."

***

మాజీ నక్సలైట్, అడవిలో ఎదురైన నక్సలైట్‌తో :
"ప్రశ్నించగలిగేది మనం..తలెత్తి పోరాడగలిగేది మనం..మరి ఇక్కండెందుకున్నాం మనం. క్రూర మృగాలు అడవిలోకాదు కామ్రేడ్స్ బయటప్రపంచంలో ఉన్నాయి. జనాల్ని పీక్కు తింటున్నాయి"

***

మోటార్ సైకిల్ మీద వెళ్తూ అభిరామ్‌తో శీను:
" బాసూ..జనాలు రెండు రకాలు బాసూ..
దొబ్బేవాళ్ళు..దొబ్బించుకునే వాళ్ళు. దొబ్బేవాళ్ళు ఎలక్షన్స్‌లో నిలబడతారు. దొబ్బించుకునేవాళ్ళు వాళ్ళకి ఓట్లేస్తారు. వందరూపాయలు తీసుకుని ఓటేసి గెలిపిస్తే, గెలిచిన వాడు కోటిరూపాయలు నొక్కెయ్యకుండా ఊరుకుంటాడా..లెక్క..ప్రతిదానికీ లెక్క ఉంటుంది బాసూ.."

***

ధనవంతుడైన అభిరామ్ , మధ్యతరగతి జానకితో మురికి వాడల్ని చూశాక:
"నేను న్యూయార్క్, లండన్, పారిస్.ఎన్నో దేశాలు..ప్రపంచమంతా చూశాను. కానీ ఎక్కడా..ఎక్కడా ఇలాంటి దరిద్రాన్ని చూడలేదు"
"నువ్వు చూసింది ప్రపంచం కాదు..ప్రదేశాలు. కారు విండోలోంచి చూస్తే టి.వి.చూసినట్లుంటుంది. కారు దిగి చూడు ..ప్రపంచమంటే ఏమిటో అర్థమౌతుంది." జానకి సమాధానం.

***

ప్రేయసిని వెదుక్కుంటూ ఇల్లు వదిలి, రోడ్డు పట్టిన కొడుకు అభిరామ్‌ని మధ్యలో కలుసుకున్న తండ్రి
"అభిరామ్ ..నీ లైఫ్ ఎంత వాల్యూనో నీకు తెలీదు.. "
అందుకు అభిరామ్ " నాకు తెలుసు డాడ్.నేను పుట్టినప్పుడే అమ్మ చచ్చిపోయింది. ఐ యామ్ లివిగ్ హర్ లైఫ్ టూ.. (గాలిశీనుని చూపిస్తూ) వీడు మీకు దొంగ అని తెలుసు కానీ నాకు వీడు మనిషి అనికూడా తెలుసు. అది మామూలుగా తెలీలేదు. వాడితో కలిసి తిరిగితేనే తెలిసింది. దిసీజ్ రియల్ ఎడ్యుకేషన్ డాడ్.25 సంవత్సరాలు నా చదువు నాకు నేను మాత్రమే బతకాలని నేర్పింది. కానీ జీవించడమంటే ఈ ప్రపంచంలో షేర్ చేసుకుని బతకడం. యు మస్ట్ షేర్ ఎవ్వెరి థింగ్ విత్ అదర్స్. ఈ విషయం నాకే ఎడ్యుకేషన్ నేర్పలేదు డాడ్.జానకిని వెదికే క్రమంలో నాకు నేను దొరుకుతున్నాను డాడ్."

***

అభిరామ్ తో జానకి

" నీకు కుళ్ళు, దరిద్రంగా అనిపించే పరిసరాలు..నేను వాటిల్లోనేఉంటాను. నువ్వు ఎవరినీ ప్రేమించలేవు.. నిన్ను నువ్వు ప్రేమించుకోలేవు. తనని తాను ప్రేమించుకోలేని వాడు ఎదుటి వాళ్ళని ప్రేమించలేడు..." ( ఈ చివరి వాక్యాలు సినిమాలో లేవు. ఎడిటింగ్‌లో కట్ అయ్యాయి.)

***

అభిరామ్ తనని రౌడీల బారినుంచీ తప్పించాక శీను:

"బాసూ..ఇంక నేను నీతోనే ఉంటాను. వదిన కోసం వెదుకుదాం పద. నాకు రెండుపూటలా భోజనం పెట్టించి కొంచెం నమ్మకమివ్వు చాలు"

***

ఇదే సినిమాలో మనిషి తనం గురించి సిరివెన్నెల వ్రాసిన పాట:

ఎంత వరకు ఎందుకొరకు
ఇంత పరుగు అని అడక్కు
గమనమే నీ గమ్యమైతే
బాటలోనె బ్రతుకు దొరుకు
ప్రశ్నలోనే బదులు ఉందే
గుర్తుపట్టే గుండెనడుగు
ప్రపంచం నీలో ఉన్నదని
చెప్పేదాకా నిజం తెలుసుకోవా
తెలిస్తే ప్రతిచోట నిన్ను
నువ్వే కలుసుకుని పలకరించుకోవా

కనపడే వెన్నెన్ని కెరటాలు
కలగలిపి సముద్రమంటారు
అడగరేం ఒక్కక్క అలపేరు విడిగా
మనకిలా ఎదురైన ప్రతివారూ
మనిషనే సంద్రాన కెరటాలు
పలకరేం మనిషీ అంటే ఎవరూ విధిగా
సరిగా చూస్తున్నదా మది
గదిలో నువ్వేకదా ఉన్నది

చుట్టూ అద్దాలలో విడి విడి
రూపాలు నువు కాదంటున్నది
నీ వూపిరిలో లేదా గాలి
వెలుతురు నీ చూపుల్లో లేదా లేదా
మన్నూ మిన్నూ నీరూ అన్నీ
కలిపితె నువ్వేకాదా కాదా
మనసులో నీవైన భావాలే
బయట కనిపిస్తాయి దృశ్యాలై
నీడలూ నిజాల సాక్ష్యాలే తెలుసా
శత్రువులు నీలోని లోపాలే
స్నేహితులు నీకున్న ఇష్టాలే
ఋతువులూ నీ భావ చిత్రాలే తెలుసా
ఎదురైన మందహాసం
నీలోని చెలిమికోసం
మోసం రోషం ద్వేషం
నీ మకిలి మదికి భాష్యం
పుటకా చావూ రెండే రెండు
నీకవి సొంతం కావు పోనీ
జీవితకాలం నీదే నేస్తం
రంగులు ఏం వేస్తావో కాని

(చిత్రంలో చేర్చని చరణం)

చెట్టుముందా విత్తుముందా చర్చ ఎపుడూ తేలదనకు
విత్తనంలో చెట్టు ఉంది
చూడకుంటే తప్పెవరిది
ఉన్నదొకటే రెండు చేసి
లేనిదేన్నో వెతుక్కోకు

కళ్ళు రెండున్నా కాళ్ళు రెండున్నా
ఒకే పని చేస్తాయి కలిసి
బుద్ధి ఒకటున్నా ఇలా ప్రతిదాన్నీ
వేరు చేస్తుందేం తెలిసి తెలిసి
జగమంత బంధుకోటి
అనుకుందుకేమి లోటు
అపనమ్మకాల తోటే
అడుగడుగు భంగపాటు..!

*****

## దేవదాసు స్పెషల్

1953లో విడుదలై ఘన విజయం సాధించిన అక్కినేని, సావిత్రిల దేవదాసు తెలుగు సినిమా చరిత్రలో ఒక మైలురాయి. మూల కథా



రచయిత బెంగాలీ బాబు శరత్ బాబు ఐనా, దేవదాసు తెలుగు వాడేమోనన్నంతగా మనవాళ్ళు సొంతంచేసుకున్నారు ఆ పాత్రని. ఆ సినిమాలోని పాటలు అప్పటికీ ఇప్పటికీ సంగీత సాహిత్య పరంగా ప్రామాణికాలు.

దేవదాసులోని కొన్ని పాటలు మల్లాది రామకృష్ణ శాస్త్రి గారే వ్రాసారనీ, ఐనా పేరు మాత్రం సముద్రాల సీనియర్ గారికే వచ్చిందనీ ఒక వార్త వాడుకలో ఉంది. అది ఎంతవరకో నిజమో, కాదో తెలీదు కానీ ఆ పాటల్లోని వేదాంతం గురించి ఇప్పటికీ గంటల తరబడి చర్చలు చేసే వాళ్ళు తెలుసు. 'చందమామ మసకేసి పోయె..ముందుగా కబురేలోయీ.." అని ఎందుకు రాశాడు, అప్పటి దేవదాసు పరిస్థితికీ, ఈ ఉపమానానికీ ఎంత సామీప్యత ఉంది? ఇలా..ఎన్నో కోణాల్లో చర్చించే వాళ్ళున్నారిప్పటికీ.

"కుడి ఎడమైతే పొరబాటులేదోయ్..ఓడిపోలేదోయ్.." అన్నపాట ఒరిజినల్‌గా 'కూడి ఎడమైతే పొరబాటు లేదోయ్.." అని సూటి అర్థం వచ్చేలానే ఉందనీ ఐతే సంగీత

దర్శకుడు సౌలభ్యం కోసం 'కూడి' ని 'కుడి' చేశారనీ, అందువల్లనే 'ఎడమైతే' అన్న మాటకి కూడా అర్థం మారిందనీ.. ఒక వార్త ప్రచారంలో ఉంది. వాటిల్లో వాస్తవమెంతో , కల్పితమెంతో కాలానికే తెలియాలి.

తరువాత 1974లో వచ్చిన కృష్ణ దేవదాసులో ఆర్ద్ర గారు కూడా తన శాయశక్తులా పాటల్లో వేదాంతాన్ని జొప్పించారు కానీ ఏమైనా సముద్రాల పాటలంతగా ఆర్ద్ర పాటలు కాలగతిలో నిలవలేదు.

ఈ సందర్భంలో ఇంకొక ఆసక్తికరమైన సంఘటన ఏమిటంటే-

వేటూరి సుందర రామమూర్తి గారు సినిమాల్లోకి రాకముందు మాట ఇది. నెల్లూరి లోని కొంతమంది ఔత్సాహిక కళాకారులు 'దేవదాసు' ని రంగస్థల నాటకంగా ప్రదర్శిస్తూ వేటూరి గారిని అందుకోసం పాటలు వ్రాయమని అడిగారు. కుమార్ అనే హార్మోనిస్ట్ ఈ పాటలకి సంగీత బాణీలు సమకూర్చాడు. అందులో ఒక పాట ఇదీ ( దేవదాసు చిత్రంలోని సముద్రాల(మల్లాది) సాహిత్యంతో పోల్చి చూసుకోవచ్చు)

'అంతా సుఖమేనోయ్ బ్రతుకే
వింత అనుభవమోయ్
ఆరిపోయిన ఆశలలోన
ఆరు రుతువులు ఒకటేనోయ్
కల నిజమా నిజము నిజమా
కలా నిజమూ కలేనా
వస గొంతునకోయిలా
కొసరి కొసరి కూయకే
వసంతమే వచ్చిందని వలపులు కలబోయకే
మూడు నాళ్ళ ముచ్చట యిది
మోడులు నవ్వే పండుగ
ఎగసి పాడకే గుండెలు
రగిలే వేసవులుండగ! '

అదీ వేటూరి వారి కలం పదును..!

ముందులో చెప్పినట్లుగా బెంగాలీ దేవదాసును తెలుగు వారు ఎంతగా ప్రేమించారంటే కె.వి.జి. రామారావు అనే ఆయన 1950 ప్రాంతాల్లోనే 'దేవదాసు'ని పద్య కావ్యంగా రచించారు..!

మచ్చుకి అందులో నుంచీ ఒక పద్యం:

ప్రేమ విఫలమై, పార్వతి జ్ఞాపకాలలో మునిగిన దేవదాసు మనఃస్థితిని వర్ణించే పద్యమిదీ

అన్నుల మిన్నరావె హృదయాబ్జము విచ్చెను లోన రేకులన్
బన్నితి పాన్పు జల్లితిని పై పై రాగపరాగ రేణువుల్
చిన్నతనాన మురిపించి తటాలున బోక కొంతసే
పన్నను విశ్రమించి తగుహాయిని గూర్చుటలో ముదంబగున్!

*****

## మరో మాయాబజార్




విజయావారు నిర్మించిన 'మాయాబజార్' గురించి మళ్ళీ కొత్తగా పొగడాల్సిన పనిలేదు. ఇప్పటికీ కొత్తగా దర్శకులు కాబోయే వారికి 'మాయాబజార్ ' స్క్రీన్‌ప్లేని పాఠ్యాంశంగా చెబుతుంటారు చాలా మంది. 1957 లో విడుదలైన మాయాబజార్ కంటే 20 సంవత్సరాల క్రిందటే, అంటే, 1936 లో వచ్చిన మాయాబజార్ గురించి చాలా మందికి తెలీక పోవచ్చు. వేల్ పిక్చర్స్ వాళ్ళు శశిరేఖా పరిణయము అనే పేరుతో తీశారా సినిమాని. ఇందులో లక్ష్మణ స్వామి, శాంతకుమారి నటించారు. ఘటోత్కచుడిగా రామిరెడ్డి అనే ఆయన నటించారు. దర్శకుడు పి.వి.దాసు.

మరి 'వివాహభోజనంబు..' కి ఒరిజినల్ వెర్షన్ ఏమిటో చూద్దాం.. .

'వివాహ భోజనంబు వింతైన పాయసంబు
ఘనమైన దప్పళంబు కడుమంచి అప్పళంబు
దవులూర జేయు విందు సంతోషముగ తిందు
సాకిల రండు ముందు లేకున్న మనసు గందు
భలే సభాసు లడ్డు పరుగెత్తవేమి అడ్డు
జిల్ బులార రండు శ్రీఘ్రం..బయటకు రండు..'

ఈ సినిమాకి టాగ్ లైన్ ఏమిటో తెలుసా?

*'కార్య సాధకుల పట్టుదల నుట్టిపడజేయు మనోహరగాధ!'*

ప్రచారానికి ఉపయోగించిన కరపత్రంలోని మరో వాక్యం

*'వీనుల విందు, కన్నుల పండువ నగు రమణీయ శబ్ద చిత్రం..!*

## ఆరుద్ర గీతమాలికా సౌరభాలు..

నీరిడిసి పెడితే సేప బతికుంటదా
నీతిడిసి పెడితే మనిషి పరువుంటదా? *(అంతస్తులు - 1965)*

***

ఇచ్చు టలో ఉన్న హాయి
వేరెచ్చటనూ లేనే లేదని
లేటుగ తెలుసుకున్నాను
నా లోటును దిద్దుకున్నాను *( బుద్ధిమంతుడు - 1969)*

***

అందుకోజాలని ఆనందమే నీవు
ఎందుకో చేరువై దూరమౌతావు *( బావామరదళ్ళు - 1961)*

ఆడ జన్మకు కంటినిండా నిదుర
రెండు సార్లేనమ్మా - రెండు సార్లు
అన్నెమెరుగని బాల్యప్రాయాన తొలిసారి
అన్నీ ముగిసిన అవసానకాలాన కడసారి *(పిన్ని - 1967)*

***

జననం మొదలు మరణం వరకు
జగమే గాన మయం
స్పందించే ప్రతి హృదయంలోను
వున్నది ఏదో స్వరం *(పరివర్తన 1975)*

***

మరలా పుట్టుక, మరలా చచ్చుట
యిరుసే లేని చక్రం
వచ్చేవారు, పోయే వారూ
జగతి పురాతన సత్రం *(దేవదాసు -1974)*

***

ఎదగడానికెందుకురా తొందర..
ఎదర బతుకంతా చిందర వందర.. *(అందాలరాముడు - 1973)*

పదిమందిలో పాట పాడినా - అది
అంకితమెవరో ఒకరికే
విరితోటలోన పూలెన్ని పూచినా - గుడికి
చేరేది నూటికి ఒకటే *(ఆనంద నిలయం - 1968)*

***

కొత్తకుండలో నీరు తియ్యన
కోరిన మగవాడే తియ్యన *(ఇల్లరికం - 1959)*

***

ఏటిలోని కెరటాలు ఏరు విడిచిపోవు
ఎదలోపలి మమకారం
ఎక్కడికీ పోదు *(ఉయ్యాల జంపాల - 1965)*

***

నీరెండవేళ గగనాన
ఓ రెండు మబ్బులు పరువాన
వడివడుగా పరుగులిడి
కొండఒడిలో కరిగిపోతే
మనసుకెంతో చల్లన, మమతకెంతో వెచ్చన *( మళ్ళీపెళ్ళి - 1970)*

